Truth of News

సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

రాయలసీమ జిల్లాలు

బుధవారం | 3 జూలై 2024 | పేజీలు 8

# సబ్ రిజిస్ట్రార్ అవినీతి ఆరోపణలపై ఎమ్మెల్యే ఫైర్



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ వెంకటరత్నమ్మ పై వస్తున్న అవినీతి ఆరోపణలపై మంగళవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన సబ్ రిజిస్ట్రార్ తో లంచం తీసుకోనని ప్రమాణం చేయించారు. ప్రజల దగ్గర లంచం తీసుకోకుండా పని చేయాలని సబ్ రిజిస్టర్ రు ఆయన సూచించారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి పటం పై ఆమెతో ప్రమాణం చేయించారు. అవినీతి ఆరోపణలు ఎక్కువయ్యాయని తగ్గించుకోవాలని పద్ధతి మార్చుకోవాలని తెలిపారు. అవినీతి ప్రోత్సహించి లంచాలు తీసుకుంటే సహించేది లేదని వివరించారు.

# అయోమయంలో వాలంటీర్లు


### -వాలంటీర్లను కొనసాగిస్తారా? తొలగిస్తారా?
### -ఎటూ తేల్చని ప్రభుత్వం
### -పింఛన్ల పంపిణీ బాధ్యతలను అప్పగించని ప్రభుత్వం

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** వాలంటీర్లతో భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన వాలంటీర్లను పాలనలో భాగస్వామ్యం చేయకూడదని భావిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం వేస్తున్న అడుగులను బట్టి తెలుస్తోంది. ఎన్నికల ముందు వరకు వాలంటీర్లే ఇంటింటికీ వచ్చి పింఛన్ సొమ్ములను అందజేసేవారు. జూలై ఒకటో తేదీ నుంచి సచివాలయ ఉద్యోగులతో డబ్బులను అందించాలని కొత్త ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. పైగా ఆ వ్యవస్థపై తొలి నుంచీ టీడీపీ, జనసేన పార్టీలు తీవ్ర వ్యతిరేకతను కనబరుస్తూ వస్తున్నాయి. ఎన్నికల సమయంలో వారిని విధులకు దూరంగా ఉంచాలని కూటమి నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం, వారిని పింఛన్ల పంపిణీకి దూరంగా ఉంచడం తటస్థితించింది. తమను కొనసాగిస్తారా? లేక సాగనంపుతారా? అన్నది తెలియక వాలంటీర్ల అయోమయ పరిస్థితిలో ఉన్నారు. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో సేవలందించేందుకు వాలంటీర్లను గత ప్రభుత్వం నియమించింది. వారిలో పలురకాల కారణాలతో కొంత మంది మానేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో 8,684 మంది రాజీనామా చేశారు. వాలంటీర్లు విధుల్లో ఉంటే ఓటర్లపై ప్రభావం చూపుతారనే ఉద్దేశంతో వారిపై ఎన్నికల సంఘానికి కూటమి నేతలు ఫిర్యాదు చేయడంతో, ఏప్రిల్ నుంచి ప్రభుత్వం వారితో పింఛన్ల పంపిణీని ఆపేసింది. వాలంటీర్లనే నమ్ముకున్న వైసిపి నాయకులు వారితో బలవంతంగా రాజీనామా చేయించారు. ఎన్నికల తర్వాత వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని, రాజీనామా చేసినా మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని నమ్మబలకడంతో వారంతా విధుల నుంచి తప్పుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రచారం, ఓటర్లు స్లిప్పుల పంపిణీ, చివరకు ఓటర్లకు డబ్బుల పంపిణీని వారితోనే చేయించారు. ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో వీరి భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందా? తొలగిస్తుందా? అన్నది తేలకపోవడంతో వారిలో అయోమయం నెలకొంది. వాలంటీర్ల నియామకంపై హైకోర్టులో వ్యాజ్యం వాలంటీర్ల నియామకంపై ఇప్పటికే హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. వాలంటీర్ల నియామకాన్ని సవాల్ చేయడంతో పాటు వారిని రాజకీయ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిలువరించాలని కోరుతూ కడప జిల్లాకు చెందిన ఓ వ్యక్తి హైకోర్టులో పిల్ వేశారు. వైసీపీ కార్యకర్తలను గ్రామ, వార్డు వాలంటీర్లుగా నియమించారని, వారి నియమకాన్ని చట్టవిరుద్ధమైందిగా ప్రకటించాలని పిల్‌లో కోరారు. హైకోర్టులో కేసు ఉండడంతో ప్రభుత్వం ఇప్పటికిప్పుడు తొలగించే అవకాశం లేదని తెలుస్తోంది. హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాత దీనిపై ఒక నిర్ణయం ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. తొలగింపు వైపే మొగ్గు? వాలంటీర్ల వ్యవస్థపై కూటమి ప్రభుత్వం తొలి నుంచీ వ్యతిరేకత కనబరుస్తూ వస్తోంది. వాలంటీర్లుగా ఉన్న వారంతా వైసీపీ కార్యకర్తలేనని టీడీపీ గట్టిగా నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాలంటీర్లను కొనసాగిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో హామీనిచ్చారు. పైగా వారికి నెలకు రూ.పది వేలు చెల్లిస్తామని చెప్పారు. ఎన్నికల అనంతరం ఫించన్ల పంపిణీకి మిగతా 2లో



## అన్నమయ్య కలెక్టర్‌గా శ్రీధర్

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా చామాకూరి శ్రీధర్ నియమితులయ్యారు. ప్రస్తుత కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏడాది క్రితం కలెక్టర్ కిషోర్ బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. రెండు మూడు రోజుల్లో నూతన కలెక్టర్గా బాధ్యతలను స్వీకరిస్తారని సమాచారం.



## కడప కలెక్టర్‌గా శివశంకర్

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజును బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. ఇందులో భాగంగా జిల్లా నూతన కలెక్టర్ గా లోతేటి శివశంకర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు సంవత్సరాల క్రితం జిల్లా కలెక్టర్‌గా విజయ రామరాజు బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడడంతో కలెక్టర్లను బదిలీ చేసినట్టు తెలుస్తోంది.

# ఎస్‌వి నగర్ ప్రజలపై.. దోమల దండయాత్ర.!

### -గత కొన్ని సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్న డ్రైనేజీ సమస్య
### -విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలు
### -చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు వేడుకలు



**రాజంపేట సూర్య వాస్తవం :** రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి పట్టణ ప్రజానికంపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దీంతో ప్రజలు దోమకాటుకు గురై విష జ్వరాల బారిన పడుతున్నారు. సాయంత్రం ఆరు గంటల అయిందంటే చాలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. దోమలు ముకుమ్మడిగా దాడి చేస్తున్నాయి. ఖాళీ స్థలాలు.. పేరుకుపోయిన మిగతా 2లో

## తిరుపతి కలెక్టర్‌గా వెంకటేశ్వర్



**తిరుపతి సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎస్.వెంకటేశ్వర్ నియామకమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. సెకండరీ హెల్త్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన తిరుపతి కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# హాస్టళ్లలో ఆరోగ్యకర వాతావరణం కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



**కడప సూర్య వాస్తవం:** కడప జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు, సంక్షేమ హాస్టళ్ళలో ఆరోగ్యకర, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని.. విద్యా, సంక్షేమ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జేసీ గణేష్ కుమార్ తోకలిసి.. ఎంఈవోలు, సంక్షేమ శాఖలు, వైద్యారోగ్యశాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాజాగా ఖాజీపేట బాలికల పాఠశాలలో నీటికలుషితం, విద్యార్థుల అస్వస్థతపై.. తీవ్ర స్థాయిలో ఆయన స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మిగతా 2లో

## ఆర్జేడీ అవినీతిపై చర్యలేవి




**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** ప్రస్తుత కడప ఆర్జేడీ రాఘవరెడ్డి కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉన్న సమయంలో వచ్చిన అనేక అవినీతి ఆరోపణలపై జిల్లా కలెక్టర్ వేసిన విచారణ కమిటీ తమ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదని, అవినీతి అధికారి పై చర్యలు ఎందుకు తీసుకోలేదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక పోరుమామిళ్ల జూనియర్ కళాశాల సమీపంలో ఎస్.ఎఫ్.ఐ మండల కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ,ప్రస్తుత కడప ఆర్జేడీ రాఘవ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి గా ఉన్న సమయంలో వచ్చిన అనేక అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గతంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆందోళన చేసిన సమయంలో జిల్లా కలెక్టర్ రాఘవరెడ్డి పై వచ్చిన ఆరోపణలపై డి.ఆర్.డి.ఏ పీడీ ఆనంద్ నాయక్ తో విచారణ కమిటీ వేయడం జరిగిందని, ఆ విచారణ కమిటీ కి అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉన్న రాఘవ రెడ్డి పై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆధారాలు అందించడం జరిగిందని తెలిపారు. అయితే అప్పటిలో రాఘవరెడ్డి కీ వైసిపి నాయకుల అండ దండలు ఉండటంతో అధికారులు అతనిపై చర్యలు తీసుకోక పోగా ఆర్జేడీ గా ప్రమోషన్ ఇచ్చారని ఆరోపించారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వమైనా ప్రస్తుత కడప ఆర్జేడీ రాఘవరెడ్డి అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, గతంలో జిల్లా కలెక్టర్ వేసిన విచారణ కమిటీ నివేదిక బయట పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు బాబు, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## ఎస్ పి బి జయంతి సందర్భంగా గెలుపొందిన పాటలు పోటీల్లో విజేతలు వీరే



**రైల్వే కోడూరు, సూర్య వాస్తవం:** పట్టణంలోని ఎస్ఎల్ సి పాఠశాల నందు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా భాను సినీ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో పాటల పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు సి తిరుపాలు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి డాక్టర్ కనుపర్తి వాసుదేవ, ద్వితీయ బహుమతి మొరుసు నారాయణ, తృతీయ బహుమతి అంకిపల్లి మురళి లు ఎంపికైనట్లు తిరుపాల్ తెలిపారు. ప్రతియేటా ఈ పాటల పోటీలను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఇందులో మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను కూడా ఇస్తామని కూడా తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రతి ఒక కళాకారుడు పాల్గొన వచ్చునని తిరుపాల్ తెలియజేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మొక్కలునాటే కార్యక్రమం



**మైదుకూరు సూర్య వాస్తవం:** మైదుకూరు మండలం లింగాల దీన్నే గ్రామం వద్ద బెంగళూరు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే దగ్గర 100 చెట్లు నాటిన బిజెపి నాయకులు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచునూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో 100 చెట్లు నాటారు. ముఖ్యఅతిథిగా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ కర్నాటి ఎల్లారెడ్డి మైదుకూరు మండల అధ్యక్షుడు రామకృష్ణ , కాజీపేట మండల అధ్యక్షుడు అజయ్, కిషోర్, ఉదయ్ పాల్గొన్నారు.





## హాస్టళ్లలో ఆరోగ్యకర వాతావరణం కల్పించాలి



**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఆరోగ్యకర, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని, అందుకోసం మండల విద్యాశాఖాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తాజాగా ఖాజీపేట మనడలంలో బాలికల పాఠశాలలో నీటి కలుషితం, విద్యార్థులు అస్వస్థతకు గురికావడం పట్ల.. ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తక్షణ చర్యల్లో భాగంగా... అన్ని సంక్షేమ శాఖల అధికారులు సంబంధిత హాస్టళ్లలో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మంచినీటి సదుపాయాలు, వాటర్ ట్యాంకుల పారిశుధ్యంపై మూడు రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. వైద్యాధికారులు ఆయా మండలాల్లో ఆరోగ్య పరిరక్షణ, జాగ్రత్తలు పట్ల ప్రజల్లో పాఠశాలల విద్యార్థుల్లో అభగహన కల్పించాలన్నారు. ప్రధానంగా ఎంఈఓలు, ఎంఈ వో-2 లు అందరూ మండల పరిధిలోని పాఠశాలల్లో వాటర్ ట్యాంకులూ, కుళాయిలు, మధ్యాహ్న భోజన నిర్వహణ చర్యలను పరిశీలించాలన్నారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి వాటర్ ట్యాంకులని శుభ్రం చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో వెంటనే వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి.. క్లోరినేషన్ చేయించి ఉపయోగించాలన్నారు. ముఖ్యంగా వంట మనుషులకు వంట నిర్వహణలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి.. భోజన శాలలను శుచిగా శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. హాస్టళ్లలో విధిగా పారిశుధ్య చర్యలను చేపట్టాలన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే.. పిల్లల శుభ్రత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోషక విలువలున్న ఆహారం అందించేలా సంక్షేమ శాఖల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పారిశుధ్యం, శుద్ధమైయిన.ఆహారపు లావాట్ల గురించి తెలియజేయాలన్నారు. డయేరియా, ప్రజారోగ్య భద్రత, పారిశుధ్య చర్యలు చక్కబెట్టేందుకు జిల్లా స్థాయి నుండి మండల స్థాయి, గ్రామ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో వాటర్ ట్యాంకులన్నింటినీ వెంటనే శుభ్రపరిచి ఎక్కడ ఓపెన్ ట్యాంకులు లేకుండా చూడాలన్నారు. డయేరియా, కలరా లాంటి వ్యాధులు ప్రభళకుండా ఆరోగ్య భద్రతా, పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో ప్రజలను చైతన్యపరచాలన్నారు.

అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతి గ్రామంలో అన్ని గృహాలలో కుళాయి నీటి సదుపాయం నిర్వహణ పనులను పరిశీలించి.. రాండంగా నీటి పరీక్షించాలన్నారు. ఎక్కడా కూడా పారిశుధ్య లోపం కనిపించకుండా చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, మైనార్టీ, ఎస్సి కార్పొరేషన్ ఈడి, బీసీ వెల్ఫేర్ అధికారి డా. వి. బ్రహ్మయ్య, డిజేబుల్, మైనారిటీ సంక్షేమ శాఖా అధికారి కృష్ణ కిశోర్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఇమ్రాన్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## అయోమయంలో వాలంటీర్లు

**(మొదటి పేజీ తరువాయి)**వారి సేవలు అవసరమైనా, సచివాలయ సిబ్బంది ద్వారా అందించేందుకే ప్రభుత్వం నిర్ణయించడం వారి కొనసాగింపుపై అనేక సందేహాలకు తావిస్తోంది. వైసిపి కార్యకర్తలనే వాలంటీర్లుగా నియమించారని భావిస్తున్న టీడీపీ, వారిని కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగిస్తారని అనుకోవడం లేదని పలువురు అధికారులు సైతం తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వాలంటీర్లను తొలగించినా వ్యవస్థను కొనసాగిస్తుందని వారు అంటున్నారు. వాలంటీర్లుగా కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వారిని నియమించే అవకాశాలు లేకపోలేదని చెప్తున్నారు.

## ఎస్వి నగర్ ప్రజలపై.. దోమల దండయాత్ర.!

**(మొదటి పేజీ తరువాయి)**చెత్తాచెదారం.. డ్రైనేజీ కాలవలు వాటి పునరుత్పత్తికి కేంద్రాలుగా తయారయ్యాయి. దీంతో డ్రైనేజీ కాలవలు దోమలకు ఆవాసాలుగా తయార య్యాయి. తద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. నగరంలో దోమల నివారణలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.దోమల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం.. యాంటీ లార్వా ఆపరేషన్లు ఫాగింగ్ ఊసే లేదు.పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రమే! అధికారుల చర్యలు కాగితాలలో కనిపిస్తున్నాయే గాని కార్యరూపం దాల్చడం లేదని పట్టణ ప్రజల నుండి బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇందుకు నిదర్శనమే ఎస్ వి నగర్ లో ఉన్నటువంటి యూనియన్ బ్యాంక్ (సమ్మద్ థియేటర్) వెనుక వీధిలోని డ్రైనేజీ కాలువలపై కప్పులు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రధాన డ్రైనేజీ కాలువ ఆర్డీవో కార్యాలయం నుండి సమ్మద్ థియేటర్ వెనక నుండి సత్తుపల్లి మీదుగా పాత బస్టాండ్ లోకి కలుస్తుంది. అయితే ఎస్వీ నగర్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ వెనకాల డ్రైనేజీ కలవలో పిచ్చి మొక్కలు భారీగా మొలవడంతో దోమల సమస్య అధికమైంది. గత మూడు సంవత్సరాల క్రితం ఈ విషయాన్ని స్థానికులు అప్పటి ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ డ్రైనేజీ సమస్య పరిష్కరించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కొందరు లేటెన్ పైపులు కూడా డ్రైనేజీ కాలవలోకి వదలడంతో దుర్వాసన వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలాసార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఎస్ పి నగర్ ప్రజలు కోరుతున్నారు.

**అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ:**

పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. కాలువల్లో ఎక్కడెక్కడ నీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది.దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి.చాలా కాలువల్లో కాలువ పూడికతో నిండి మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. కాలం గడుస్తున్న కొద్ది వివిధ శాఖల నిర్లక్ష్యం..ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం వంటి అనేక కారణాలు ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నాయి.సీజనల్ గా మాత్రమే కనిపించే దోమలు.. ఇప్పుడు సీజన్ తో సంబంధం లేకుండా వచ్చేస్తున్నాయి.ఎన్నడూ లేని పరిస్థితుల కారణంగా దోమలు విజృంభిస్తున్నాయి.తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా శరవేగంగా వృద్ధి చెందుతున్న దోమలు ప్రజలను ముప్పతెప్పలు పెడుతున్నాయి. ఎనాఫిలిస్, క్యూలెక్స్ వంటి దోమలు పగటిపూట ఇళ్లల్లోనే మకాం వేసి రాత్రి వేళల్లో స్వైర వ్యవహారం చేస్తున్నడంతో జనాలు వ్యాధుల బారిన పడుతున్నారు. దోమలను శాశ్వతంగా వదిలించుకోవడం అంత సులభం కాకపోవడంతో తాత్కాలిక ఉపశమనానికి పెట్టే ఖర్చు తెలియకుండానే లక్షల్లో చేరిపోతుంది. అటు దోమల సైతం ప్రజలు చేస్తున్న నివారణ చర్యలను దీటుగానే ఎదుర్కొంటున్నాయి. ఇందుకు ప్రజలు కాయిల్స్ ప్రయోగించడం, అవి పనిచేయకపోవడంతో లిక్విడ్,మస్కిటో బాట్స్ వాడకం పెంచారు.ఇలా నగరంలో ఒక్కో కుటుంబం దోమల బెడద నుంచి తప్పించుకునేందుకు ప్రతి నెలా డబ్బులు ఖర్చు పెడుతున్నారు.

## ప్రజా రంగాల్లో సిపిఎం బలోపేతానికి కృషి చేయాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**కడప బ్యూరో సూర్య వాస్తవం:** ప్రజా రంగాల్లో సిపిఎం బలోపేతానికి కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. జూలై 1, 2, తేదీలలో కడప స్థానిక ఉపాధ్యాయ భవనం మీటింగ్ హాల్ నందు జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ క్లాసుల చివరి సమావేశాలు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కడప జిల్లాలోని వివిధ ప్రజా రంగాల్లో, వివిధ సామాజిక తరగతుల ప్రజల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బలోపేతానికి సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి సిపిఎం సభ్యులు సిపిఎం శ్రేణులకు కార్మిక వర్గ చైతన్యంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో మొదటి సోషలిస్టు రష్యా విప్లవం విజయవంతం చేసి, 16 దేశాలను ఒకే దేశంగా యు.ఎస్.ఎస్.ఆర్.గా ఒక తాటి పైన నడిపిన మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభలను, సెమినార్లను నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ కార్యకర్త సహాయకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కుప్పం, సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లో శాంతిపురం, రామకుప్పం, మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న 2 మినీ కార్యకర్త పోస్టులకు, 3 ఆయా అంగన్వాడి ఆయా పోస్టుల నియామకానికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారని ఆ శాఖ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుల భర్తీకి 4/7/2024 నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలంలోని అంగన్వాడి కేంద్ర గ్రామ / వార్డు పరిధిలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన వివాహత మహిళలు రోస్టర్ ను అనుసరించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శాంతిపురం మండలంలో శ్యామరాజపురంలో మినీ అంగన్వాడి కేంద్రంలో కార్యకర్త కు, మరియు నక్కనపల్లిలో అంగన్వాడి ఆయా కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఎంపీడీవో కార్యాలయ వెనుక భవనంలో ఉన్న కార్యాలయములో అందుబాటులో ఉంటుందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను 19.07.2024 న సాయంత్రం 5 గంటల్లో గా ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించాలని అంగన్వాడి సిడిపిఓ కల్పన తెలిపారు.

## ఉనికిని కాపాడుకునేందుకే ప్రవీణ్ వ్యాఖ్యలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఉనికిని కాపాడుకునేందుకే ప్రవీణ్ వ్యాఖ్యలు చేస్తున్నాయని టిడిపి నాయకులు నల్లబోతుల నాగరాజు, కామిశెట్టి బాబు తెలిపారు. మంగళవారం వారు స్థానిక నెహ్రూ రోడ్డులో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికారులను బెదిరింపు ధోరణితో మాట్లాడటం కేవలం ఉనికిని కాపాడుకునేందుకే అని వివరించారు. గత ఎన్నికల సమయంలో ప్రొద్దుటూరు, కోగటంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆయన బంధువర్గం ఏపార్టీకి మద్దతుగా పనిచేశారో తెలపాలని, ఏ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేశారో అందరికి తెలుసన్నారు. టిడిపి గెలవడంతో ఏ ఎండకా గొడుగులా టిడిపి లో వున్నట్లు ఉనికిని కాపాడుకొనే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. టిడిపి బిసి నాయకులు నందం సుబ్బయ్య హత్య కేసులో అసలైన నిందితులకు శిక్ష పడేలా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ప్రవీణ్ విషయమై త్వరలో అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, జనసేన నాయకులు జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పండ్ల తోటల అభివృద్ధికి కృషి

### -జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి శుభాషిణి



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** వైఎస్ఆర్ జిల్లాలోని పండ్ల తోటల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి సుభాషిని తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారిణిగా (ఫుల్ అడిషనల్ చార్జు) ఎస్ఎస్ఓ సుభాషిణిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆమె సోమవారం కడపలోని జిల్లా ఉద్యానశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలతో పాటుగా, పండ్లతోటల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. జిల్లాలోని ఉద్యానవన పంటలు సాగు చేసిన రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## పిఎంఎజెఏవై పథకం క్రింద రైతులకు టార్పాలిన్, నీటి డ్రమ్ముల పంపిణీ



**శాంతిపురం, సూర్య వాస్తవం:** మండల పరిధిలోని అబకలదొడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా పిఎంఎజెఏవై పథకం క్రింద రైతులకు టార్పాలిన్ డ్రమ్ములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం లో చేస్తున్న ప్రకృతి వ్యవసాయం ఇతర రాష్ట్రాల కు ఆదర్శనీయం అన్నారు. కుప్పం నియోజకవర్గం లో అధిక శాతం సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతులు ఉన్నారని అన్నారు.పిఎంఎ జెఏవై పథకం క్రింద ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్ సి రైతులకు వంద శాతం రాయితీ పై 18ఐ24 అడుగుల టార్పాలిన్ లు,ప్లాస్టిక్ డ్రమ్ములను ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పిఎంఎజెఏవై కింద జిల్లాలో 1,205 మంది రైతులు లబ్ధిదారులు గా ఎంపిక కాగా కుప్పం నియోజకవర్గంలో 518 మంది రైతులు ఎంపికయ్యారని,ఇందులో రూ.5 వేలు విలువైన 2 టార్పాలిన్ లు, రూ.1,830 విలువైన 200 లీటర్ల డ్రమ్ ఒకటి, రూ.1,020 విలువైన డ్రమ్ ఒకటి జిల్లా కలెక్టర్, ఎం ఎల్ సి,జెసి చేతుల మీదుగా మహిళా రైతులకు పంపిణీ చేశారు.చాలా గ్రామాలలో యంత్రాలు, రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. వీరు ఆవు పేడ, గోమూత్రం, ఇతర ప్రకృతి సంభంధమైన ఎరువులను తయారు చేసుకుని సేంద్రీయ విధానంలో పంటలు పండిస్తున్నారన్నారు. ఈ పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్యం, జీవన విధానం ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నప్పుడు వచ్చే చిన్నపాటి సమస్యలను అవగాహన ద్వారా అధిగమించి కొనసాగించాలని, తోటి రైతులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ తరహా విధానం ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందని సేంద్రీయ వ్యవసాయానికి అవసరమైన సహాయం జిల్లా యంత్రాంగం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో విశ్వనాథ్ నాయుడు, ఉదయ్ కుమార్, విజయరామిరెడ్డి,సింగిరి శ్రీనివాసులు, చంద్ర శేఖర్, రమేష్, బాలసుబ్రమణ్యం, వెంకటేష్, మురళి, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, అనసూయ, శ్యామలమ్మ, సుగుణమ్మ మరియు పలువురు నాయకులు మహిళా రైతులు పాల్గొన్నారు.

## సాయిబాబా స్కూల్ ఘటనపై విచారణ జరిపించాలి

### -కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప సాయి బాబా స్కూల్ పై వెంటనే విచారణ చేప్పటాలని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి డిమాండ్ చేశారు. స్కూల్ పై కప్పు కూలీ విద్యార్థులకు గాయాలు కావడం బాధాకరమని, విద్యార్థులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. దీనిపై డిఇఓ వెంటనే స్పందించి విచారణ చేపట్టి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. గతంలోనే ఈ స్కూల్ పై చట్ట విరుద్ధంగా స్కూల్ నడుపుతున్నట్టు మాకు సమాచారం ఉందన్నారు.

## ఐటిఐలో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శాంతిపురం, సూర్య వాస్తవం:** 2024 సంవత్సరం రెండవ ధఫా ఐ.టి.ఐ లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని శాంతిపురం ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ జి.నగేష్ తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఐటిఐ.ఎన్ఐసి.ఇన్ ఆన్లైన్ వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలి లేదా మీసేవ కేంద్రాలకు వెళ్లి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకొనేందుకు ఆఖరి తేది 24-07-2024.అని శాంతిపురం ఐ.టి.ఐ లో ప్రవేశం కొరకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు దరఖాస్తు ఫారం మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ లతో 25-07-2024 వ తేదీ లోపల వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. 27-07-2024 ఉదయం 9 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ లతో ప్రభుత్వ ఐ.టి.ఐ శాంతిపురం లో కౌన్సెల్లింగ్ కు హాజరుకావాలని కోరారు.పదవ తరగతి పాస్ అయిన బాలికలకు అన్ని ట్రేడులలోనూ ప్రత్యేక రిజర్వేషన్ ఉందని కనుక బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మండల రేషన్ డీలర్ల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

### -అధ్యక్షుడిగా జె.చంద్ర, ఉపాధ్యక్షుడిగా సోమశేఖర్



**శాంతి పురం, సూర్య వాస్తవం:** శాంతిపురం మండల పరిధిలోని రేషన్ డీలర్ల సంఘం తరపున ఆ సంఘం సభ్యులు అధ్యక్ష, ఉపాధ్యక్షులను మంగళవారం భథ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా ప్రధాన కార్యదర్శులు గా ఆదినారాయణ వెంకటలక్ష్మి,లను, కోశాధికారిగా కే మునిరాజును కార్యనిర్వాహక సభ్యులుగా వెంకటాచలం ఆనందప్ప నాగరాజా చారి లను ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రను, ఉపాధ్యక్షుడు సోమశేఖర్, కార్యవర్గ సభ్యులను రేషన్ డీలర్లు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోన్న పాఠశాల యాజమాన్యంపై చర్యకు డిమాండ్

### - ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోన్న సాయిబాబా పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నాసిరకమైన భవనాల్లో పాఠశాలను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పాఠశాలను అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కడప నగరంలోని ఎమ్మెల్సీ కు చెందిన సాయిబాబా పాఠశాల పైకప్పు కూలి విద్యార్థులకు గాయాలు కావడం బాధాకరమన్నారు. గతంలోనే ఈ పాఠశాల చట్ట విరుద్ధంగా నడుపుతున్నట్టు ఆరోపణలు కూడా ఉన్నాయని చెప్పారు. అయినప్పటికీ అప్పటి అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం వల్ల నేడు విద్యార్థులకు ఈ దుస్థితి నెలకొందన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో కూడా రామచంద్రారెడ్డి పలువురు అధికారుల సహాయంతో నిబంధనలను తుంగలో తొక్కుతూ దొంగ ఓట్లు సృష్టించి ఎన్నికల్లో అక్రమంగా గెలిచారని ఆరోపించారు. ఈ విషయమై అప్పటి జిల్లా కలెక్టర్కు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు అందినా వారు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎమెల్సీగా ఎన్నికైన తర్వాత రామచంద్రారెడ్డి తన ప్రైవేటు పాఠశాల విషయంలో నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ఆయన చెప్పారు. గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండాలంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను సీజ్ చేసి కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నకిలీ ఓట్ల విషయంలో కూడా ఎన్నికల అధికారులు సమగ్ర విచారణ జరిపి రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

# సమస్యలన్నీ పరిష్కరిస్తాం



**పామిడి (సూర్య వాస్తవం) :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరుజయరాంతనయుడుయువనాయకుడుపామిడి ఇంచార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 15వ వార్డు మరియు 16వ నందు 15వ వార్డు ఇంచార్జ్ పట్రా శ్రీనివాసులు మరియు 16వ వార్డు ఇంచార్జ్ కొట్టం మాలిక్ బాషా వార్డులో పర్యటించి వార్డు ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ వార్డులో ఎక్కువగా డ్రైనేజీ సమస్య ఉందని అలాగే వార్డులో కరెంట్ ఐరన్ పోల్ ఉందని దానికి కరెంట్ పాస్ అవుతూ ఇబ్బంది అవుతుందని వార్డు ఇంచార్జ్‌కి విన్నవించగా వార్డుల ఇంచార్జు మాట్లాడుతూ ఎమ్మెల్యే తనయుడు లిగుమ్మనూరు ఈశ్వర్ తో చర్చించి సమస్య వీలైనంత వరకు పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు.. గతంలో చాలామంది నాయ కులు ఎన్నికల అయిన తర్వాత ప్రజల గురించి పట్టించుకోని పాపానపోలేదు గుమ్మనూరు జయరాం కుమారుడు ఈశ్వర్ మాత్రం ఎల్లప్పుడూ పామిడి ప్రజల కోసం పనిచేస్తానని నాయకులకు తెలియజేస్తూ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 15వ వార్డు ఇంచార్జ్ పట్రా శ్రీనివాసులు,షేక్ష వలి,16వ వార్డు ఇంచార్జ్ మాలిక్ బాషా, మంజు,మాజీ కన్వీనర్ బొమ్మ మోహన్, అప్పన్నగారి కుమార్, సుంకప్ప, నల్లబోతుల శ్రీనివాసులు, వెంకటరమణ, తిమ్మప్ప, శేఖర, బూత్ కన్వీనర్లు చీమల రాము, వన్నూరు తదితరులు పాల్గొన్నారు.

# రమణ కొట్టాలాలో రెండవ రోజు పింఛన్ పంపిణీ కార్యక్రమం



**అనంతపురం క్రైం ( సూర్యవాస్తవం) :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు చిన్నంపల్లి పంచాయతీ రమణ కొట్టాలాలో ఏపీ ఎమ్మార్పీ ఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు యు రమణ రెండవ రోజు పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, మల్లికార్జున, కుంటన్న, నగ రాజు,సోము, చిట్టి కొల్లప్ప, రషీద్, భాషా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అనంతపురాని అన్ని రకాల అభివృద్ధి చేయండి

### ముఖ్యమంత్రికీ లేక రాసిన మాజీ ఎస్పీ



**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం :** అనంతపురం నుండి అమరావతి వరకు 2018లోరోడ్డుహైవేపనులను చెయ్యా లని గతంలో ప్రకటించారు 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినతర్వాత ఆ పనులను జరగకుండా నిలిపేసిన. సంగతి అందరికీ తెలిసినదే. ఇప్పుడు 2024లో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన.కూటమి విజయం సాధిం చడంతో కేంద్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి ఉంది ఇప్పుడు రాష్ట్రానికి అన్ని రకాల అభివృద్ధి చేయ డానికి ప్రధానమంత్రి అన్ని రకాల సహకరిస్తారు కనుక. అనంతపురం జిల్లాకు చెందిన మాజీ ఎస్పీ షావలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు.అనంతపురం నుండి అమరావతి వరకు రోడ్డు పనులు చేస్తే అనంతపురం.చిత్తూరు కడప. కర్నూలు. ప్రజలు అన్ని రకాల అభివృద్ధి చేయడమే గాక రోడ్డు వెడల్పు ఉండదు రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని చంద్రబాబుకు. మాజీ ఎస్పీ తెలియజేశారు

# కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన



**శాంతిపురం సూర్య వాస్తవం :** మండల పరిధిలోని కర్లగట్ట పంచాయతీ తంబిగానిపల్లి రెవిన్యూ (సర్వే నెంబరు 66) చెత్త గుట్టలో కేంద్ర ప్రభుత్వం ద్వారా కృషి విజ్ఞాన కేంద్రం (జీకే వికె) ఏర్పాటుకు భూ సేకరణ కోసం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అధికారులు మంగళవారం స్థల పరిశీలన చేశారు.కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల్లో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందిం చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని పంట ఉత్పత్తి సామర్థ్యానిపెంపొం దించడమే కాకుండా జిల్లాలోని రైతుల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయని ఎమ్మెల్సీ కంచర్ల తెలిపారు. రైతులకు నూతన వం గడాలను పండించి అందించడమే కాకుండా క్షేత్ర పరిశీలనలు, శిక్షణకార్యక్ర మాలు నిర్వహిం చడం,పత్రిక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు అందించడం ద్వారా రైతులకు సేవ చేస్తున్నార న్నారు. నూతన వ్యవసాయ పద్ధతులనురైతులకు నేర్పుతారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు,జాతీయ వ్యవసాయ అధికారులు, నేతలు సత్యేంద్ర శేఖర్, శాంతారామ్, విజయరామ్ రెడ్డి,ఉదయ్ కుమార్,

# వాలంటీర్ల వ్యవస్థే, పేదలకు మహా భాగ్యం

### వేతనాలు పెంచి ఆదుకోండి - భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** కోడూరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు అయింది . ఈ కార్యక్రమానికి సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య సిపిఐ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2019 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్లు సంఖ్య దాదాపు రెండు లక్షల 50 వేల సంఖ్య తో అప్పటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నోటిఫికే షన్ జారీ చేసి 50 ఇండ్లకు ఒక్క వాలంటరీ అని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటి దగ్గరికి పోయి వాలంటీర్లు ప్రజల సమస్యలను పరిష్కరించడం అనేది మంచిదే కానీ అప్పుడు ఉన్నటువంటి వైఎస్ ఆర్సిపి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి వాలంటీర్లు పథకం పెట్టడం అనేది వాలంటీర్లను గాలికి వదిలేసినట్లే అని అన్నారు.ఎందుకంటే ఒక్క ఒక్క కుటుంబంగడవాలి అంటే దాదాపు 10వేల నుండి. 15 వేల రూపాయలు జీతం ఉంటే వాలంటీర్లు బాగుపడు తారని అన్నారు. ఈ వాలంటీర్ల వ్యవస్థ లో డిగ్రీలు, పీజీ,వంటి ఉన్నత విద్యను చదివినటువంటి నిరుద్యోగ యువతను బిచ్చగాళ్ళు లాగా 5వేలు రూపాయలు ఇచ్చి ప్రజలకు సేవ చేయమనడంఅనేదివాలంటీర్లు జీవితాలతో చలగా టం ఆడారిని అన్నారు . ఇప్పటికైనా ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వమైన ఉన్నత విద్య చదివిన వారికి విలువలు కూడినటువంటి ఉద్యోగం అంటే నెలకు కనీస వేతనం 10వేల నుండి 15వేల వరకు ఇచ్చి నిరుద్యోగు యువతని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా మేము డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరు బాలసుబ్రమణ్యం,రైల్వే కోడూరు మండల సహాయ కార్యదర్శి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన మాజీ మంత్రి డియల్ రవీంద్రారెడ్డి



**మైదుకూరు సూర్యవాస్తవం :** ఫుడ్ పాయిజన్ అయ్యి 60 మంది స్కూల్ బాలికలు రిమ్స్ కు వివిధ ప్రైవేట్ హాస్పిటల్లో గుట్టు చప్పుడు కాకుండా తరలింపు విషయాన్ని తెలుసుకున్న డియల్ మైదుకూరు నియోజకవర్గం లోనికాజీపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ ను సందర్శించిన మాజీ మంత్రి డియల్ రవీంద్రారెడ్డి కాజీపేట లో ఉన్న గవర్నమెంట్ ప్రైవేట్ హాస్పి టల్లో విద్యార్థులను సందర్శించిన డియల్ విద్యార్థులను తల్లిదండ్రుల ను అడిగి విషయాలు తెలుసుకున్న డిఎల్ పిల్లల బాధలు చెప్పుకుంటూ బోరుణ విలపిస్తున్న తల్లిదండ్రులు కాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్టించుకోని స్కూల్ యాజమాన్యంవారం రోజులు అవుతున్నా ఇంకా ప్రైవేట్ గవర్నమెంట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతున్న విద్యార్థులుఅన్నంలో పురుగులు, కూరలు నీళ్లొచ్చారు. టీచర్లకు ఫిల్టర్ వాటర్ క్యాన్లు, విద్యార్థులకు డ్రమ్ములలో పేరుకుపోయిన మురికి నీరు వాటర్ విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక విషపూరితమైన ఆహారం తిని హాస్పిటల పాలువాటర్ డ్రమ్ములలో కోతులు స్నానాలు మురికి నీరు తో పేరుకుపోయిన మురికి మట్టి60 మందికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అవస్థలుఉపాధ్యాయ టీచర్లు విద్యార్థులకు బెదిరింపులు ఫుడ్ పాయిజన్ అయిన విషయాన్ని ఎక్కడ బయట చెప్పకూడదు విద్యార్థులకు



- ➤ డిఎల్‌కు తమ గోడును విన్నవించుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- ➤ కాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్టించుకోని స్కూల్ యాజమాన్యం
- ➤ వారంరోజులు అవుతున్నాఇంకా ప్రైవేట్, గవర్నమెంట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతున్న విద్యార్థులు అన్నంలో పురుగులు, కూరలు నీళ్లొచ్చారు
- ➤ టీచర్లకు ఫిల్టర్ వాటర్ క్యాన్లు, విద్యార్థులకు డ్రమ్ములలో పేరుకుపోయిన మురికి నీరు వాటర్
- ➤ విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక విషపూరితమైన ఆహారం తిని హాస్పిటల పాలు
- ➤ 60 మందికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అవస్థలు
- ➤ ఉపాధ్యాయ టీచర్లు, విద్యార్థులకు బెదిరింపులు ఫుడ్ పాయిజన్ అయిన విషయాన్ని ఎక్కడ బయట చెప్పకూడదు అంటూ విద్యార్థులకు బెదిరింపులు
- ➤ స్కూల్ యాజమాన్యం పేరెంట్స్‌కు ఫోన్ చేసి మీ పిల్లలను హాస్పిటల్లో చూపించుకోండి దానికి తగిన అమౌంట్ ఇస్తామని చెప్పిన యాజమాన్య నిర్లక్ష్య ధోరణి



బెదిరింపులుస్కూల్ యాజమాన్యం పేరెంట్స్ కు ఫోన్ చేసి మీ పిల్లలను హాస్పిటల్లో చూపించుకోండి దానికి తగిన అమౌంట్ ఇస్తామని చెప్పిన యాజ మాన్య నిర్లక్ష్య ధోరణిగతంలో ఈ విషయాలపై విద్యార్థులు అన్నంలో పురుగులు వస్తున్నాయి తాగే వాటర్ నీళ్ళు కలుషితంగా ఉన్నాయి కోతులు వాటర్ డ్రమ్ములోకి ఎగురు దూకుతున్నాయి అని బాలికలు తమ ఉపాధ్యాయుల టీచర్లకు విద్యార్థుల సమస్యలు ఎంత విన్నవించుకున్న ఏమి కాదులే తినండి టీచర్లకు ఏమో ఫిల్టర్ వాటర్ క్యాన్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి కలుషితమైన నీరు ఉడికి ఉడకని పురుగుల అన్నం , ఆహారం నీళ్లు ఫుట్ పాయిజన్‌గా మారి పిల్లల ప్రాణాల మీదకితెచ్చిపెట్టినంతఇబ్బందిగామారిందని వాంతు లు విరోచనాలతో హాస్పిటల్ పాలైన విద్యార్థులు ఈ విషయంపై స్పందించిన మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డిమాట్లాడుతూపేదపిల్లలు చదువుకుం టున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ఈ విధంగా ఫుడ్ పాయిజన్ హాస్పిటల్లో ఉండడం చాలా బాధాకరమని దీనిపై చర్యలు చేపడతామని స్కూల్లో ఉన్నటువంటి పరిసరాలను పరిశీలించి స్కూల్‌కు ఫిల్టర్‌వాటర్‌కేంద్రం ఏర్పాటు చేస్తామని హాస్పిటల్లో ఉన్న విద్యా ర్థులు వారి తల్లిదండ్రులతో విషయాలు తెలుసుకునిహాస్పిటల్‌లోఉన్న డాక్టర్లను విద్యార్థులు ఆరోగ్యం పై అడిగి తెలుసుకోవడం జరిగింది.



# ప్రాణవాయువునందించే మొక్కలను విరివిగా పెంచుదాం



**నార్పల సూర్యవాస్తవం:** మానవాళికి ప్రాణవాయు వునందించే మొక్కలను విరివిగా పెంచుదామని నార్పలజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప విద్యార్థులకు బోధ చేశారు. మంగళవారం ప్రిన్సి పాల్ బాలప్ప ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్ర మం చేపట్టారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ప్రిన్సిపాల్ కొనియాడారు .ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి సంరక్షించాలన్నారు. వాతావరణ కాలుష్యం నివారించడానికి మొక్కలు పెంపకం ఎంతో ప్రాధాన్యతిస్తుందన్నారు. ప్రతి గ్రామం లోనూ నివాసాల పరిసరాలలో మొక్కలు నాటుకుంటే ఎంతో మేలు అన్నారు. కళాశాల ఆవరణంలో మొక్కలు నాటడానికి సహకారం అందించిన ధ్యాన సభ్యుల ప్రోత్సాహము ఎంతో గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప, అధ్యాపకులు జ్యోతి, లక్ష్మీ రంగయ్య, వైవి రంగారెడ్డి, వీరేశు, శివారెడ్డి, మోహినిద్దీన్ ఖాజాబీ, పాండురంగ ,రవి, బోధ నేతర సిబ్బంది భారతీ, లీలావతి,గంగమ్మసిబ్బందితదితరులు పాల్గొన్నారు.



# కాచి చల్లార్చిన నీటిని తాగాలి



### డయూరియా డెంగి గురించి అవగాహన - డాక్టర్ పి హేమలత - డాక్టర్ షేక్ రోషిణి



**దువ్వూరు, సూర్య వాస్తవం :** పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, మన ఇంటి చుట్టూ ఉన్న పాత టైర్లను,కొబ్బరి బోండాలను, పాత రోళ్లను తీసివేయాలని స్థానిక ప్రాథమిక ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ పి హేమలత డాక్టర్ షేక్ రోషిణి లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట గ్రామంలో డయూరియా మరియు డెంగ్యూ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాచిన నీటిని గాని, ఫిల్టర్ నీళ్లను గాని తాగాలని అవగాహన కల్పించా మన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లను పరిశీలించి, శానిటేషన్ మరుగు దొడ్లు వంట రూములను పరిశీలించి వారికి తగు సూచనలుసలహాలుఇవ్వడంజరిగిందన్నారు. కార్య క్రమంలో సూపర్వైజర్లు రాజగోపాల్, మేరీ సువర్ణ, సిహెచ్ఓబి.శ్రావణి,కస్తూర్బాగాంధీబాలికల పాఠశా ల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి ,ఏఎన్ఎం మాధవి లత,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పాత్రికేయుల పిల్లలకు ఉచిత విద్య అవకాశం కల్పించాలి

### - జాప్ డివిజన్ స్థాయి సమావేశంలో పాత్రికేయుల డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్ట్ నరేష్ కుమార్ యాదవ్

**ఆదోని ( సూర్యవాస్తవం) :** సమాజం కోసం తమ వంతు సేవలు అందిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 100% రాయితీతో ఉచిత విద్యను అందించాలని జర్నలిస్ట్ అసోసి యేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు కోరారు. మంగళవారం ఆదోని పట్టణంలో జాప్ జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్ యాదవ్ అధ్యక్షతన విశ్వ నారాయణ కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని జాప్ సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. సీనియర్ పాత్రికే యులు కొడికి విజయకుమార్ మాట్లా డుతూ ఎన్నో సంవత్స రాలుగా ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజ హితమే లక్ష్య ంగా పనిచేస్తూ వార్తలను అం దిస్తూ ప్రజల కోసం తమవంతు బాధ్యతను నిర్వహిస్తున్న పాత్రికే యుల పిల్లలకు స్కూళ్లలో 100 శాతం రాయితీపై విద్యను అందించాలని కోరారు. అలాగే ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రతి పాత్రికేయునికి ఇంటి స్థలం కేటాయించాలని రెండు పడకల గదులతో ఇంటినిర్మాణంచేపట్టాలని గృహ నిర్మాణ పథకాన్ని అందించాలని కోరారు. దారకొం డయ్య సుధాకర్ శ్రీరాములు మాట్లాడుతూ 15 సంవత్స రాలకు పైబడి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని , పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. ఈ సమా వేశంలో జర్నలిస్టులు ఎదుర్కొం టున్న సమస్య లపైచర్చిం చిన జాప్ అధ్యక్ష కార్య దర్శులు నరేష్ కుమార్ యాదవ్ సునీల్ కుమార్ లు సభ్యత్వాల నమోదు, పెంపుపై చర్చించారు. జాప్‌లో సభ్యులైన ప్రతి ఒక్క పాత్రికేయులుకొత్తసభ్యులను చేర్పించడంలో క్రి యాశీలకపాత్రపోషించాలని కోరారు. అదేవిధంగా కమిటీలోకి కొత్తవారిని ఆహ్వానించి నూతన సభ్యులతో సమా వేశాలు నిర్వహించాలని తీర్మానిం చారు. పత్తికొండ నుంచి సీనియర్ పాత్రికేయులు దారకొండయ్య కోసిగి నుంచి కొమ్ము రామన్న, విజయ్ కుమార్ ఈరన్న ఎమ్మిగనూరు నుంచిసుధాకర్‌కోసిగి నుంచి శ్రీరాములు, ఆదోని ప్రకాష్ , విరూపాక్షి రెడ్డి రం గన్నలు పాల్గొని ప్రసంగించిన ఈ సమావేశంలో ఆదోని డివిజన్ పరిధిలోని పలు మండలాల నుంచి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నల్లారిని కలిసిన పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని వారి కార్యాలయంలో నేడు కలవడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాజంపేట ప్రజలకు ఒక మంచి అవకాశం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రూపంలో వచ్చిన ఎన్నికల్లో వారిని గెలిపించలేకపోయారు అయినా కూడా వారిని కలిసినప్పుడు వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు మనం ఏవైతే వాగ్దానాలు ఇచ్చామో అవన్నీ కూడా నెరవేర్చడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడతానని ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారని కోరుకుంటున్నా రమేష్ నాయుడు తెలిపారు అటు రాష్ట్రంలో ఎటు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక ఈ ప్రాం తానికి కావాల్సిన అభివృద్ధి పనులు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించే ఏర్పాటుకు అలాగే రైతు లకు సాగునీరు అందించే ప్రాజె క్టులు త్వర త్వరగా పూర్తి చేయ డానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తల ను గుర్తిం చుకొని ప్రోత్సహిస్తామని ఈ సంద ర్భంగా వారు తెలియజేశారు అలాగే ఎన్నికల్లో బాధ్యతలు ఉండి కూడా కొద్దిమంది ప్రలోభాలకు లొంగి పని చేయలేదని వారందరినీ కూడా పార్టీ గుర్తిస్తుందని తగిన సమయంలో వారందరి పైన చర్య ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జ్ కిరణ్ కుమార్ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనం బాలాజీ బిజెపి ఎస్ సీ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పత్తికొండలో పడకేసిన పారిశుద్ధ్యం



**పత్తికొండ (సూర్య వాస్తవం):** పత్తికొండలో స్థానిక గ్రామ పంచాయితీ ఆఫీస్ పక్కనే చెత్తాచెదారంతో అపారిశుద్ధ్యం నెలకొంది. దీంతో, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అక్కడి స్థానికులు ఉపయోగించిన చెత్తచేదారంతో పాటు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులన్ని ఒకే చోట పడేయడంతో డంపింగ్ యార్డుల తలపిస్తుంది. రోడ్డు పక్కనే పడేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది. దీంతో పందులకు నిలయంగా మారి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ఆ చుట్టుపక్కలనున్న నివాస గృహాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో దుర్వాసనతో పాటు దోమలు మరింత వద్ధి చెందే అవకాశం ఉందని దానివల్ల వ్యాధులు మరింత ప్రభలే అవకాశముంటుందని అక్కడి వారు భయ పడుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి పేరుకుపోయిన పారిశుద్ధ్యన్ని వెంటనే తొలగించి, భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# కొణిదెల నాగేంద్ర బాబుని కలిసిన పందిటి మల్హోత్ర మైదుకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్



**మైదుకూరు సూర్య వాస్తవం :** మైదుకూరుజనసేన పార్టీ నియో జకవర్గఇంఛార్జి పందిటి మల్హోత్రా మంగళగిరి కేంద్ర కార్యాలయంలోకొణిదెల నాగేం ద్ర బాబుని మర్యాద పూర్వ కంగా కలవడం జరిగింది.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



**పామిడి( సూర్యవాస్తవం):** పామిడి పట్టణంలో ఉన్నటువంటి అంబేద్కర్ సర్కిల్ నందు మంగళవారం మాదిగ మందకృష్ణ ఆదేశాలు మేరకు పామిడి పట్టణంలో ఉన్నటువంటి.వికలాంగుల ఆధ్వర్యంలో చంద్రబాబు. పవన్ కళ్యాణ్. చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వికలాంగులకు 3000 పెన్షన్ 6000 చేస్తానని చెప్పి మాటకు కట్టుబడి చేశారు. ఎందుకంటే గతంలో ఉన్న ప్రభుత్వాలు పెన్షన్ వేయిరూపాయలుపే చాలంటే నాలుగు సంవత్సరాలు సమయం తీసుకున్నారు కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నాయకులు కలిసికట్టుగా ఒకే మాటపై కట్టుబడి పెంచిన పింఛన్లు ఇచ్చినందుకు. ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్.ఎమ్మార్పీఎస్. మండల అధ్యక్షుడు నల్లప్ప. జనసేననాయకులుసూర్యనారాయణ.కుమార్.లాలప్ప.తదితరులు పాల్గొన్నారు

# డీఎస్సీ ఎస్జీటీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**కడప బ్యూరో సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కడప నగరం (పాత కలెక్టరేట్)లోని బీసీ స్టడీ సర్కిల్లో డీఎస్సీ సెకండరీ గ్రేడ్ టీచర్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఉమ్మడి కడప జిల్లా సంచాల కులు డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు టీటీసీ అర్హత కలిగి ఉండి, టెట్ అర్హత సాధించిన వారు10వతేదీలోపుఉచితశిక్షణకుదరఖాస్తుచేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రతి ఒక్కరూ సద్వినియాగం చేసుకోవాలని ఆయన తెలిపారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పేవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111